www.prajasakti.com
ప్రజాశక్తి
5
బుధవారం 7 డిసెంబర్ 2022
తిరుపతి

నేడు ఎంఎల్ఎ కిలివేటి కుమార్తె వివాహం

హాజరుకానున్న సిఎం జగన్మోహన్ రెడ్డి

ప్రజాశక్తి - రేణిగుంట ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి బుధవారం సూళ్లూరుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుమార్తె వివాహానికి నెల్లూరు జిల్లాలో హాజరవుతున్న నేపథ్యంలో అదే రోజు మధ్యాహ్నం రేణిగుంట విమానాశ్రయానికి 2.45 గంటలకు చేరుకుని అక్కడి నుండి 2.55 గంటలకు హెలికాప్టర్లో నెల్లూరు జిల్లాకు బయల్దేరి వెళ్లి వివాహ వేడుకలో పాల్గొంటారు. అనంతరం తిరిగి సాయంత్రం 5.00 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 5.10 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం అవుతారు. కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్టు డైరెక్టర్ రాజ్ కిషోర్, ఏర్పోర్ట్ సి ఎస్ ఓ రాజశేఖర రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ అంకిత్ అగర్వాల్, డి ఎం హెచ్ ఓ శ్రీహరి, రేణిగుంట తహసిల్దారు శివప్రసాద్ పాల్గొన్నారు.

తిరుపతిలో...

అంబేద్కర్ ఆశయాలకై ఉద్యమిద్దాం

ప్రజాశక్తి -తిరుపతి టౌన్/ క్యాంపస్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం అహర్నిశలు కషి చేశారని, వారి అభ్యున్నతి కోసం కృషి చేయాలన్నారు. జిల్లాలో దళితులపై దాడులు విపరీతంగా జరుగుతున్నాయన్నారు. సమాజంలో మార్పు జరగాలంటే కుల వివక్ష నేటికీ అనేక ప్రాంతాల్లో కొనసాగుతోందని, జిల్లాలో కులదురహంకార హత్యలుపెరిగిపోతున్నాయన్నారు. దీని అరికట్టాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయన్నారు. కుల దురహంకార హత్యలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వీటన్నింటికి వ్యతిరేకంగా పనిచేయడమే అంబేద్కర్ కి ఘనమైన నివాళన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయచంద్ర, ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్.సాయి లక్ష్మీ ,ఎం. జయంతి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముని రామయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయులో... శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ప్రధాన ఆర్చి ఎదురుగా ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి ఉపకులపతి ఆచార్య రాజారెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి పాలకమండలి సభ్యులు డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి, ఎం మధు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యావత్ అఖిల భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు,

క్యాంపస్‌లో...

జిల్లా వ్యాప్తంగా నివాళి

ఎస్‌పిడిసిఎల్‌లో...

అకాడమిక్ కన్సల్టెంట్ ఆనంద్ అమతరాజ్, ప్రవీణ్ కుమార్, కిషోర్, వెంకటేశ్వర్లు, ప్రతాప్ పాల్గొన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని న్యాయవిభాగం లో ఆచార్య వి ఆర్ సి కష్ణయ్య, అధ్యాపకులు, విద్యార్థుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రకాశం భవనం ఎదురుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ డి గోవిందు, ఆ సంఘం జాతీయ కార్యదర్శి రంగన్న మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థుల చేతుల్లో ఉందని తమ ఓటు ద్వారా జాతీయ స్థాయిలో మార్పు తీసుకురావాలని అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు చలపతి, చిన్న, చంద్రగిరి, మోహన్ పాల్గొన్నారు.గొప్ప రాజనీతిజ్ఞుడు అంబేద్కర్ అని బీసీ విద్యార్థి విభాగం అధ్యక్షులు డాక్టర్ పర్పూరు నారాయణ గౌడ్ అన్నారు.

ఎస్పీడిసిఎల్‌లో.. సమసమాజ స్థాపనకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి చేశారని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్ వివిన్ బాబు అన్నారు. ఎపిఎస్ పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శవంతంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్లు డి.ఎస్. వరకుమార్, కె. విజయకుమార్ రెడ్డి, వై. లక్ష్మీనరసయ్య, జాయింట్ సెక్రటరీ ఎ. రాధా జయశ్రీ, జనరల్ మేనేజర్లు ఆదిశేషయ్య, మురళి, సురేంద్ర రావు, రవి, గోపాలకష్ణ, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామయ్య, అంజనప్ప, సుబ్రమణ్యం, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

'ఫ్యామిలీ ఫిజీషియన్' పై అవగాహన కల్పించండి: డిఎంహెచ్ఓ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ ఫిజీషియన్ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శ్రీహరి ఆశా వర్కర్లకు సూచించారు. మంగళవారం మంగళం పరిధిలోని మంగళం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఎన్ఎంలుగా కొనసాగుతున్న వారు ఇకపై ఆరోగ్య మిత్రలుగా విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకమైన విధానాలను ప్రవేశపెడుతోందని, ఈ నూతన విధానాల ద్వారా అనారోగ్య బారిన పడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలు, వసతులు, ఖర్చులను నూతన యాప్ ద్వారా మానిటరింగ్ జరుగుతుందన్నారు. గర్భవతుల విషయంలో

ముందు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. లెప్రసీ క్యాంపెయిన్ ద్వారా రోగులను గుర్తించి వారికి సరైన వైద్య సదుపాయాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ జయంతి, డాక్టర్ స్రవంతి, సూపర్వైజర్లు రామలక్ష్మమ్మ, సాయిరాం, సరస్వతి, పిహెచ్ఎన్ తష్కంట, ఎంపీహెచ్ఏ పద్మజ తదితరులు పాల్గొన్నారు.

ఫెన్సింగ్ రాష్ట్ర స్థాయి పోటీలో క్రీడాకారుల సత్తా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలో జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తాచాటినట్లు ఫెన్సింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సాయి దిలీప్ తెలిపారు. ఈనెల 4, 5, 6 తేదీలలో కాకినాడ వేదికగా అండర్-18, అండర్-14 బాల బాలికల రాష్ట్ర పోటీలు జరిగాయి. పోటీలో జిల్లా నుంచి అండర్-17 విభాగంలో మొత్తం 5గురు, అండర్-14 విభాగంలో 5గురు పాల్గొన్నారు. వీరిలో అండర్ 14 బాలికల విభాగంలో ఇ. రమ్యశ్రీ రజతం, బాలుర విభాగంలో టి.ధీరజ్ నారాయణ రజత పతకాలు సాధించి 2023 జనవరిలో కేరళలోని కొచ్చిన్ వేదికగా జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారు. అండర్ 17 బాలికల విభాగంలో జి భవిష్య స్వర్ణ పథకం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఈనెల 9 నుంచి 13వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాసిక్ లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. విజేతలను, ఫెన్సింగ్ శిక్షకుడు గోపి నాయుడు ను ఫెన్సింగ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగేశ్వరరావు అభినందించారు.

వీణ నోబుల్ దాస్ స్మారక ధర్మనిధి ఉపన్యాసం

ప్రజాశక్తి - క్యాంపస్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో " ప్రొఫెసర్ వీణ నోబుల్ దాస్ స్మారక ధర్మనిధి ఉపన్యాసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీ వర్సిటీ పూర్వ ఉపకులపతిగా పనిచేసిన ప్రొఫెసర్ వీణ నోబుల్ దాస్ స్మారకార్థం ఈ ఉపన్యాసం జరిగింది. హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం, ఆంగ్ల పూర్వ ఆచార్యులు, ప్రముఖ అనువాదకులు అల్లాడి ఉమా విచ్చేసి "లైఫ్- లిటరేచర్- ట్రాన్స్ లేషన్ " అను అంశంపైన ఉపన్యసించారు. సమకాలీన సాహిత్యరంగంలో అనువాదం యొక్క ఆవశ్యకతను, దాని ప్రభావాన్ని వివరించారు.ప్రొఫెసర్లు శ్రీధర్, శారదా, సుమకిరణ్, హరిపద్మరాణి, ఉమా, షీలా స్వరూప రాణి, వై. ఎస్. శారద పాల్గొన్నారు.

కార్తీకదీపం సందర్భంగా అన్నదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) కార్తీకదీపం సందర్భంగా తిరుపతి నగర పరిధిలోని కపిలేశ్వర స్వామి ఆలయం వద్ద శాంత స్ఫూర్తి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం చేశారు. దాతల సహాయముతో పర్వదినాలలో ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకాచారి సురేష్ బాబు, కోలా లక్ష్మీపతి, శేఖర్, దినేష్ రెడ్డి, హనుమంతు, టి.వెంకటకుమార్, లక్ష్మీనారాయణ, మునికుమార్, అర్జున్, జి.కుమార్, శాంభవి, నక్షత్ర తదితరులు పాల్గొన్నారు.

దాడిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలి: నరసింహ యాదవ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన రాజకీయ నాయకుల అణచివేతే లక్ష్యంగా అధికార పార్టీ దాడులకు తెగబడడం చూస్తుంటే భవిష్యత్తులో వారికి ఎవరు ఎదురు తిరగకూడదు అనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్నారని మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పుంగనూరులో రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై జరిగిన దాడిని యావత్ రాష్ట్ర ప్రజలందరూ చూశారని, అసలు రామచంద్రయ్య యాదవ్ ఇంటిపై జరిగిన దాడిని మంత్రులు ఎమ్మెల్యేలు ఏ విధంగా చూస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయడంలోనూ పోలీసులు వ్యవహరించే తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. ఇంత జరుగుతున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి బీసీ గర్జన పేరుతో సమావేశాలను నిర్వహించడానికి హక్కు ఉందా అని ప్రశ్నించారు. ఇదిలా కొనసాగితే భవిష్యత్తులో రాజకీయాల వైపు ఏ యువకులు రారని, ఇలాంటి దాడుల పర్యవసానం భవిష్యత్తు రాజకీయాలపై పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుష్పావతి, మనోహర్ ఆచారి, మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు.

వినాయకసాగర్ పనులు వేగవంతం కావాలి: కమిషనర్

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి వినాయకసాగర్ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కమిషనర్ అనుపమ అంజలి మంగళవారం అభివద్ధి పనులను పరిశీలిస్తూ తగు సూచనలు జారీ చేసారు. తిరుపతి నగరానికే వన్నె తెచ్చేలా రూపుదిద్దుకుంటున్న వినాయక సాగర్ నగర ప్రజలకే కాకుండా యాత్రికులకు ఆహ్లాదం పంచనుందన్నారు. చూపరులను ఆకట్టుకునే విధంగా సుందరీకరంగా ఉండేలా చూడాలని, వినాయక సాగర్ పనులు త్వరగా పూర్తి చేయడం కోసం ఎక్కువ మంది మనుషులను పెట్టి పనులు తొందరగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. సంక్రాంతిలోగా ఓ తుది రూపుకు రావాలనే విషయాన్ని గుర్తుంచుకొని పనులు సాగించాలన్నారు. వినాయకసాగర్ డివైడర్లలో అందమైన చెట్లు స్వాగతం పలికేలా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న పిసిసి అధ్యక్షుడిగా రుద్రరాజు ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

ఈనెల 9వ తేదీన పిసిసి అధ్యక్షుడిగా గిడుగు రుద్రరాజు ప్రమాణ స్వీకారం చేయనున్నారని పిసిసి రాష్ట్ర కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడితో పాటుగా నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులుగా విజయవాడలోని బెంజ్ సర్కిల్ వద్దనున్న వేదిక కన్వెన్షన్ సెంటర్ లో ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. తిరుపతి నగరంలోని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహులు, సిద్దయ్య, నారాయణ, రామచంద్రయ్య, గోపీనాథ్, మురళి, సుప్రజ పాల్గొన్నారు.

పద్మావతి జూనియర్ కళాశాలలో 'ప్రేరణ'

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ పద్మావతి జూనియర్ కళాశాలలోని ప్రిన్సిపల్ డాక్టర్ సి. భువనేశ్వరి అధ్యక్షతన విద్యార్థినీలకు ప్రేరణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులంతా ప్రగతి పథంలో నడవాలంటే చదువుతోపాటు తగిన సజనాత్మకత సంస్కారం ఉండాలని, వాటన్నింటినీ ఒక చక్కని ఔషధం లాంటి ప్రేరణ కార్యక్రమాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. ప్రముఖ యువత మానసికవ్యక్తిత్వ వికాస నిపుణులు ఎస్ బాలచంద్ర విద్యార్థినులకు వినయం విధేయత సంస్కారం అన్ని కలగలిపితే వచ్చేదే విద్య అని, గోవిందా అని విద్యార్థుల చేత పలికించి గోవిందా శబ్దానికి అర్థం చెబుతూ వెళ్లి గెలుచుకొని రా అంటూ, సమాజానికి హితమైన పనులు చేయకపోతే మరణించినట్లే అని, యువత కోర్కెల కన్నా లక్ష్యం వైపు పయనించాలని, నీకంటూ గూగుల్ లో వెతికితే కొంత సమాచారం సంపాదించుకునే స్థాయికి ఎదగాలని, ఫేస్ బుక్ లో కాదు నీవు ఉండాల్సింది నీ ఫేస్ బుక్కులో ఉండాలన్నారు. వందేమాతరం ఫౌండేషన్ డైరెక్టర్ రవీంద్ర, ఎంపీడీఓ అమర్నాథ్ పాల్గొన్నారు.

నేడు ఎస్వీయూలో వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ డెవలప్మెంట్ విభాగం, హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని 8,9,10, ఇంటర్, డిగ్రీ, పీజీ, న్యాయ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలను ఈ నెల 7 న ఉదయం 11 గంటలకు హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ డెవలప్మెంట్ విభాగంలో నిర్వహించనున్నట్లు సోమవారం విభాగాధిపతి ఆచార్య జి. పద్మనాభం పేర్కొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మానవ హక్కుల దినోత్సవం రోజున బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.మరిన్ని వివరాలకు 8790457813 నెంబరు ను సంప్రదించాలని సూచించారు.

'నూతన విద్యా విధానం'పై పోరాటం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కె ప్రసన్న కుమార్, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.నాగరాజు అన్నారు. మంగళవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తిరుపతి జిల్లా మూడవ మహాసభ తిరుపతి పట్టణంలోని ఎంబి భవన్‌లో జరిగింది. ప్రారంభ సూచికగా ఎస్ఎఫ్ఐ పతాకాన్ని జిల్లా అధ్యక్షుడు అక్బర్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథిలుగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్న కుమార్, మాజి రాష్ట్ర ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం వల్ల విశ్వవిద్యాలయాలను మూసివేసే పరిస్థితి వస్తుందని, ఆ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచడంతో పేద విద్యార్థులు చదువుకు దూరమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నూతన విద్యా విధానం ప్రవేశపెట్టి సరైన సమయానికి పీజీసెట్ లు నిర్వహించకపోవడంతో విశ్వవిద్యాలయాల్లో సింగిల్ నెంబర్‌కి అడ్మిషన్లు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను నీరు గార్చడంలో భాగంగా డిసెంబర్ వరకు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు జరగడం లేదని, దీంతో పేద విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరలేక అభద్రతా భావం తో అనధికారికంగా ప్రయివేట్ కళాశాలలో చేరుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వసతి దీవెన, విద్యా దీవెనలకు సంబంధించిన ఆర్థిక భారం తగ్గించుకునేందుకే రెగ్యులర్ అడ్మిషన్లు ఇవ్వడం లేదన్నారు. ఎన్నో కోట్లతో అభివద్ధి పనులు చేస్తామంటున్న ప్రభుత్వం రూ. 90 కోట్లు పెట్టి ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయలేకపోయిందని పేర్కొన్నారు. ఎనిమిదవ తరగతి నుండి బైజూస్ ద్వారా విద్యార్థులకు విద్యాబోధనను ప్రోత్సహించడంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందన్నారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని వెనక్కు తీసుకునేంతవరకు ఎస్ఎఫ్ఐ పోరాడుతూనే ఉంటుందన్నారు. 8వ తరగతి వరకు మాతభాషలోనే విద్య బోధన చేయాలని, కొఠారి విద్య కమిషన్ ప్రకారం విద్యా వ్యవస్థ నడిస్తే ప్రతి విద్యార్థికి ఉన్నత చదువులు చదివి, మంచి ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. నూతన జాతీయ విద్యా విధానం అవలంబించడంతో ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యమై, విద్యార్థులు ప్రయివేటు వైపు మొగ్గు చూపే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ మహాసభలలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాధవ్, ఉపాధ్యక్షులు రవి, సహాయ కార్యదర్శి ఉరుకుంది, హరి, నాయకులు శివ, పథ్వి, సునీల్, హరిత, గణేష్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలో ప్రసన్నకుమార్

జిల్లా మహాసభలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రసన్నకుమార్

'మెగా సేల్స్ కాన్ క్లేవ్' లో జబర్దస్త్ స్టార్ నరేష్ సందడి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా స్టైల్ కాన్ క్లేవ్ కార్యక్రమంలో జబర్దస్త్ కామెడీ షో స్టార్ నరేష్ పాల్గొని సందడి చేశారు. మంగళవారం తిరుపతి-రేణిగుంట మార్గంలోని ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కార్యాలయంలో నిర్వహించిన లైఫ్ మిత్రుల ప్రోత్సాహక కార్యక్రమంలో నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ ఆకెళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ రాయబారిగా జబర్దస్త్ కామెడీ ఆర్టిస్టు నరేష్ ను నియమించారన్నారు. నరేష్ తమ ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చేస్తున్న ప్రాచుర్యం వలన గతేడాది నాలుగున్నర కోట్ల నుండి ఐదు కోట్ల వరకు వ్యాపారం జరిగిందని అన్నారు. అనంతరం లైఫ్ మిత్రులతో ప్రోత్సాహక కార్యక్రమాన్ని నిర్వహించి నిర్ణీత లక్ష్యాలు చేరుకున్న వారికి ప్రశంస పత్రాలను నరేష్ అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ రాయపాటి సురేష్ బాబు, యూనిట్ మేనేజర్, డెవలప్మెంట్ మేనేజర్ మహేష్, ఆఫీస్ సిబ్బంది అడ్వైజర్ మిత్రులు పాల్గొన్నారు.

బీమాస్ రఘుకు పలువురి నివాళి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం) బీమాస్ రెసిడెన్షియల్ హొటల్స్ అధినేత బీమాసు రఘు ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబం శోకసముద్రంలో మునిగిపోయింది. గత కొంతకాలంగా గుండె ఊపిరితిత్తులు సమస్యతో బాధపడుతూ సంకల్ప ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మధ్యాహ్నం మృతి చెందారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు శ్రేయోభిలాషులు కన్నీటి పర్యంతమయ్యారు. 1990లో కౌన్సిలర్ గా, 1992లో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, త్యాగరాజు ట్రస్ట్ కమిటీ అధ్యక్షులుగా, బిమాస్ రెసిడెన్సి హొటల్స్ అధినేతగా తాను బతుకున్నంత కాలంలో ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయనకు సతీమణి అలి మేలు, పెద్ద కుమారుడు బీమాస్ బాలాజీ, రెండవ కుమారుడు బీమాస్ అశోక్ ఉన్నారు.కుమార్తె రమ్య ఉన్నారు. మంగళవారం శ్రీ హరిచంద్ర స్మశాన వాటికలో అంత్యక్రియలు జరిగాయి. తిరుపతి ఎంఎల్ఏ భూమన్ కరుణాకర్‌రెడ్డితో పాటు నలుగురు ప్రముఖులు నివాళి అర్పించారు.

పరిశోధనల్లో ఎస్వీయూకు మొదటిస్థానం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏడి సైంటిఫిక్ ఇండెక్స్ (ఆల్పర్ -డోగర్)లో రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో కెల్లా ముందువరుసలో స్థానం సాధించడం పట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య కె. రాజారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 వ సంవత్సరానికి గాను ఏడి సైంటిఫిక్ ఇండెక్స్ ప్రకటించిన హెచ్ ఇండెక్స్ , ఐ 10 ఇండెక్స్ లలో ప్రపంచ స్థాయి సైంటిఫిక్ రీసెర్చిలో సైటేషన్ల ఆధారంగా అత్యుత్తమ ప్రతిభ కనబరచిందని వెల్లడించారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో సైన్స్ పరిశోధనల్లో వర్ల్డ్ సైంటిస్ట్, యూనివర్శిటీ ర్యాంకింగ్ -2023 లో మన వారు చూపిన పరిశోధనాత్మక ప్రతిఫలనాలతో ప్రపంచంలో 19,513 విశ్వవిద్యాలయాల్లో ఎస్వీయూ 3,032 స్థానాన్ని, ఆసియాలోని 10,117 యూనివర్శిటీలలో 884వ స్థానాన్ని సాధించిందన్నారు. భారతదేశంలోని 3,616 యూనివర్సిటీల్లో 162 స్థానాన్ని , రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ప్రథమ స్థానాన్ని ఎస్వీయూ పొందడం ఒక మైలురాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ , న్యాక్ డైరెక్టర్ శ్రీనివాసులు రెడ్డి, డీన్ దామోదర్ రెడ్డి, డా. నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూలో మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని సైన్స్, ఆర్ట్స్, కామర్స్, మేనేజ్మెంట్ కళాశాల పరిధిలోని పీజీ కోర్సులలో 2022 -23 విద్యా సంవత్సరంలో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు సోమవారం నుండే తరగతి ప్రారంభమయ్యాయని ఎస్వియు కుల సచివులు ఆచార్య మహమ్మద్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు శాతం 80శాతం ఎక్కువగా ప్రతి విద్యార్థికి ఉండేటట్లు ఆ విభాగాధిపతులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. త్వరలో ఎస్వీయూ లో నాకు కమిటీ పర్యటన సందర్భంగా ఉన్నతాధికారులు ఏ సమయంలో అయినా ప్రతి విభాగాన్నీ పరిశీలించడానికి వచ్చినప్పుడు సంబంధిత ఆచార్యులు, బోధనేతర సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు. కళాశాల ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఐదు వరకు నిర్వహించాలని, ఆ సమయంలో ఎవరైనా సిబ్బంది లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వ వైఖరి దారుణం: యుటిఎఫ్

ప్రసంగిస్తున్న ముత్యాలరెడ్డి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఆంధ్ర రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి దారుణంగా ఉందని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. ముత్యాల రెడ్డి తీవ్రంగా విమర్శించారు. మంగళవారం సాయంత్రం పెద్ద కాపు లేఅవుట్ లోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో తిరుపతి రూరల్ మండల ఉపాధ్యాయుల వార్షిక కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముత్యాల రెడ్డి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల గురించి ప్రస్తావించారు. ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఎన్నికల విధులు, 10 సంవత్సరాలకు ఒకసారి వచ్చే జనాభా లెక్కల విధుల నుంచి మినహాయింపు ఇచ్చి ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి అంటు న్నారని నిజానికి ప్రతిరోజు బోధనేతర పనులు, నాడు నేడు, యాప్ లో బాత్రూంల ఫొటోస్, కోడిగుడ్లు చిక్కీలు...... రకరకాల వాటిని అప్లోడ్ చేయడం వల్ల తరగతి గదిలో బోధించాల్సిన సమయం మొత్తం యాప్ ల నిర్వహణకే సరిపోతుందని వాటినుంచి మినహాయింపు కావాలని డిమాండ్ చేశారు. వేతనాల మీదే ఆధారపడిన ఉపాధ్యాయులు ఒకటో తారీకు వేతనాలు రాకపోతే అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని, ఒకటో తేదీ జీతాలు వేయాలని కోరారు. ప్రభుత్వం వర్క్ ఎడ్జస్ట్మెంట్ పేరుతో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి ఇబ్బందుల పాలు చేస్తున్నారని, సాధారణ బదిలీలు జరపాలని, ప్రమోషన్లు ఇచ్చిన వారికి ఆర్డర్స్ ఇచ్చి జాయిన్ అయ్యేలా చూడాలని కోరారు.దేశంలోని అనేక రాష్ట్రాలు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ దిశగా అడుగులు వేస్తున్న తరుణంలో మన ప్రభుత్వం కూడా సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అవనిగడ్డ పద్మజ, రాష్ట్ర కౌన్సిలర్ డి. నిర్మల పాల్గొన్నారు.

రూరల్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా నాగరాజు, మోహన్‌రెడ్డి

తిరుపతి రూరల్ మండల కౌన్సిల్ సమావేశం తిరుపతి పెద్దకాపు లేఅవుట్ లోని యుటిఎఫ్ ఆఫీసులో సోమవారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి, ఎన్నికల పరిశీలకు రాలిగా యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అవనిగడ్డ పద్మజ వ్యవహరించారు. మండల కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల ప్రధాన కార్యదర్శిగా కె. మోహన్ రెడ్డి, అధ్యక్షులుగా కె. నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షులుగా బీ.వి. రమణ, సహాధ్యక్షులుగా షాజహాన్, సహాధ్యక్షురాలిగా జి. సునీత, కోశాధికారిగా కష్ణంరాజు (కోర్ కమిటీ) మరో 13 మందితో మండల కార్యవర్గం ఎన్నికయ్యింది. 12 మంది జిల్లా కౌన్సిలర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.





సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులుగా మనోహర్, కుమార్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి సీఐటీయూ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య ఆధ్వర్యంలో నూతన కమిటీ ఎంపిక జరిగింది. అధ్యక్షుడిగా మనోహర్, ప్రధాన కార్యదర్శిగా కుమార్, ఉపాధ్యక్షులుగా ఉస్మాన్ బాషా, వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులుగా గురునాథం, సుబ్రమణ్యం, కోశాధికారిగా కావేరి వెంకటేష్, సభ్యులుగా మూర్తి, సౌజన్య, పుష్ప, ఈశ్వరయ్య మురళి, శ్రీనివాసులు, పౌన్నయ్య, కుప్పన్, దుర్గ నియమితులయ్యారు. కార్మికులను ఏకం చేసి వారి సమస్యల పరిష్కారానికి పోరాడాలని నూతన కమిటీ పిలుపునిచ్చింది.

సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్'

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సమస్యల పరిష్కారానికే వైసిపి క్యాంపు కార్యాలయం వేదికగా రెండుసార్లు ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజా దర్బారు కార్యక్రమాన్ని నిర్వహించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తారసపడని కొన్ని సమస్యలను ప్రజాదర్బారు ద్వారా తెలుసుకుని సంబంధిత అధికారుల సమక్షంలోనే పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజా దర్బార్‌కు విచ్చేసిన ప్రజలకు ఎమ్మెల్యే అన్నదానం చేశారు.

శ్రీకాళహస్తి రూరల్ : మండలంలోని వేడం పంచాయతీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామల్లో పర్యటించి ప్రజలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే తెలపాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీఓ ప్రేమ్ రాజ్‌కుమార్, మండల తహశీల్దార్ జరీనా బేగం, ఈ.ఓ.పి.ఆర్డీ సురేంద్రనాథ్, శ్రీకాళహస్తి రూరల్ హౌసింగ్ ఏ.ఈ అలీ, ఎం.ఈ.ఓ భువనేశ్వరి, వేడం గ్రామ సచివాలయ డి.డి.ఓ భాస్కర్, వైసీపీ నాయకులు మునిరత్నం రెడ్డి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రికెట్, రగ్బి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమారి, పీఈటీ కిషోర్ కుమార్ తెలియజేశారు. జి సుమంత్ పదవ తరగతి క్రికెట్ అండర్ -17 ఈ క్రీడాకారుడు జనవరిలో జరిగే కృష్ణా జిల్లాలో రాష్ట్రస్థాయి పోటీల్లో, ఈశ్వర్ పదవ తరగతి 3 గణేష్ పదవ తరగతి వీరు అండర్ 17 రబ్బీలో పాల్గొంటారు. అలాగే భానుప్రియ అనిత సుస్మిత బాలికల విభాగంలో అండర్ 17 రగ్బీలో ఎంపికయ్యారు. వీరు కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారు. ఎంపికైన క్రీడాకారులను ప్రధానోపాధ్యాయులు, పీఈటీ ఉపాధ్యాయులు అభినందించార

మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-గూడూరు రూరల్: గూడూరు హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో గూడూరు హెచ్.డి.ఎఫ్.సి ఆపరేషన్స్ మేనేజర్ రజనీకాంత్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవిప్రసాద్ పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 107 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్ మేనేజర్ లక్ష్మినారాయణ, సిబ్బంది నరేంద్ర, యుగంధర్, శివప్రసాద్, భీమన కిషోర్, జీవన్, శివ, శంకర్, సునీల్, నారాయణ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ విష్వక్సేనా రెడ్డి, కో-ఆర్డినేటర్ కోటేశ్వరరావు, ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు ఆమడదూరంలో ఏపీ :చింతామోహన్

ప్రజాశక్తి - కెవిబిపురం: పెట్టు బడులకు ఆమడ దూరంలో మన ఆంధ్రప్రదేశ్ ఉందని, గ్రామాల్లో ప్రజలు తినటానికి కూడా తిండి లేక ఇప్పటికీ పేదరికంతో ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్ర రసాయన శాఖ మంత్రి డాక్టర్ చింతా మోహన్ అన్నారు. మంగళవారం మండలంలోని కలత్తూరు రాగిగుంట పెరిందేశం గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ యాత్ర నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇకనైనా ప్రజలు అమ్మఒడి లాంటి కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

12, 13 తేదీల్లో చలో ఢిల్లీ : ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజాశక్తి-బిఎన్‌కండ్రిగ: ఎస్సీ వర్గీకరణకు చట్టభద్రత కల్పించాలని డిసెంబర్ నెల 12, 13 తేదీల్లో ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాలో వేలాది మాదిగలు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమ్మల రాఘవయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళ వారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్ భాస్కర్ గంధం కొండయ్య ఓబులేసు పలువురు పాల్గొన్నారు

బీసీల మహాసభకు తరలిరండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: విజయవాడలో బుధవారం నిర్వహించ తలపెట్టిన వైసీపీ అనుబంధ బీసీల మహాసభకు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో బీసీలు తరలిరావాలని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీసీ నాయకులతో కలిసి "జయహో బీసీ మహాసభ" పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వెనుకబడిన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ముందుకు తీసుకువచ్చి పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత జగనన్నకే దక్కుతుంది అన్నారు. బీసీలు అంటే ఓటు బ్యాంకు మాత్రమే కాదనీ, ప్రజా ప్రతినిధులుగా సమానమైన అవకాశం కూడా జగనన్న కల్పించారని తెలిపారు. అలాగే బీసీలు విజయవాడ వెళ్లడానికి బస్సులు,కార్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

అడుగడుగునా అన్యాయమే

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: వైసిపి ప్రభుత్వం బీసీలకు అడగడుగునా అన్యాయమే చేస్తోందని టిడిపి నాయకులు విమర్శించారు. టిడిపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 'ఇదేం ఖర్మ' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై ఆర్డీవో రామారావుకు వినతిపత్రం అందించారు. బీసీలకు రాజ్యాధికారాన్ని దూరం చేస్తున్న వైసిపికి చరమగీతం పాడాలని ఆమె పిలుపు నిచ్చారు. చెంచయ్య నాయుడు, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం.. ప్రబలుతున్న విషజ్వరాలు

- స్పందించని ప్రజాప్రతినిధులు, అధికారులు
- కొత్త పంచాయతీలో నిధుల కొరత
- బ్లీచింగ్ చల్లడానికీ డబ్బుల్లేవు

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: గ్రామాలే పట్టణాలకు పట్టుగొమ్మలు నానుడితో గ్రామాలను శుభ్రంగా ఉంచాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి. కానీ దిగువ స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు అందుకు వ్యతిరేకంగా ప్రయత్నిస్తున్నారు. దానికి నిలువెత్తు నిదర్శనం వరదయ్యపాలెం మండలంలోని ముస్లింపాలెం పంచాయతీ. వివరాల్లోకి వెళితే..... సుమారు 500 గడప ఉండే ఒక చిన్న గ్రామం ముస్లిం పాలెం ప్రధానంగా మైనార్టీలు ఎక్కువగా ఉన్న ప్రాంతం. నూతనంగా ఏర్పాటు చేసిన పంచాయతీకి రాష్ట్ర ప్రభుత్వం నుండి అనేక నిధులు చేకూరుతాయని తమ ప్రాంతం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్ని సౌకర్యాలు సమకూరుతాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న గ్రామ ప్రజలకు నిరాశ ఎదురయింది. నిధుల కొరతతో పంచాయతీలో చిన్న చిన్న పనులు చేయడానికి కూడా ముందుకు రాక పోవడంతో అధికారులపైన, ప్రజాప్రతినిధులపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విషజ్వరాల గుప్పెట్లో గ్రామం

ఆ గ్రామంలో పారిశుద్ధ్యం పడకేయడంతో విష జ్వరాలు ప్రబలి అమాయక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి సంవత్సరం డెంగ్యూ దోమ ఉత్పత్తి అయ్యే దశలో దోమల నివారణకు సంబంధించిన నివారణ చర్యలు ప్రతి పంచాయతీలో తప్పనిసరిగా చేపట్టవలసి ఉంది. పైగా మంచినీరు గ్రామంలో ఎక్కడ కూడా నిలువ లేకుండా చేయవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుంది. స్థానిక ప్రజలకు డెంగ్యూ దోమ ఉత్పత్తి సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తూ దోమల నివారణకు సంబంధించి కార్యక్రమాలు చేపట్టవలసి ఉంది. అదేవిధంగా బ్లీచింగ్, దోమల మందు ఫాగింగ్ చేయడం వంటి పనులు ప్రతి రెండు వారాలకు ఒకసారి అయినా చేయవలసి ఉండగా ఎటువంటి నివారణ చర్యలు చేపట్టకపోగా దోమల బెడద ఎక్కువగా ఉందని తమ గోడును వెళ్లబోసుకునే సమాధానం చెప్పె నాధుడే తమ పంచాయతీలు లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధులు లేవు:కార్యదర్శి

విష జ్వరాలు ప్రబలి అనేకమంది అమాయక ప్రజలు మృత్యువాత పడుతుంటే కనీసం బ్లీచింగ్ చల్లడం, దోమల నివారణ కోసం చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతుంటే బ్లీచింగ్ చల్లడానికి కూడా మీ పంచాయతీలో నిధులు లేవని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అనేకమంది ప్రాణాంతకమైన విష జ్వరాలు ప్రబలి తిరుపతి, నెల్లూరు వంటి నగరాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అనవసర భయాందోళనకు గురికావద్దు

ప్రస్తుతం విష జ్వరాలు ప్రబలడం సర్వసాధారణమైన ప్రజలు అనవసరమైన భయాందోళనకు గురికాకుండా తేలిక పాటి సలహాలు సూచనలు పాటించడంతో విష జ్వరాలు ప్రబలకుండా, వాటి బారిన పడకుండా తమను తాము కాపాడుకునే పద్ధతులను స్థానిక వరదయ్యపాలెం ప్రభుత్వ వైద్యులు ఉదయ్ కుమార్ ప్రజలకు తెలిపారు.

అంబేద్కర్ వారసులుగా జీవిద్దాం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వారసులుగా జీవించాలని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని మంగళవారం పట్టణంలో నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. అంగేరి పుల్లయ్య, గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు. వైసిపి జిల్లా బీసీ విభాగం అధ్యక్షుడు మిద్దెల హరి అంబేద్కర్‌కు నివాళు లర్పించారు. టిడిపి ఆధ్వర్యంలో చక్రాల ఉషా తదితరులు పాల్గొన్నారు. పలువురు దళిత సంఘాల నాయకులు కూడా అంబేద్కర్ నివాళులర్పించారు.

నాయుడుపేట: నాయుడుపేటలోని కామ్రేడ్ సుందర

నాయుడుపేటలో..

రామిరెడ్డి భవన్ సీఐటీయూ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం, జానపద కళాకారుల సంఘం జిల్లా నాయకులు దిలీప్, గోపాల్ సిఐటియు నాయకులు శివకవి, ముకుంద, చాపల వెంకటేశ్వర్లు, రజక వృత్తదారుల సంఘం నాయకులు రమణయ్య, భాస్కరయ్యా తదితరులు పాల్గొన్నారు

తొట్టంబేడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దామని ప్రముఖ సంఘ సేవకులు, వైసీపీ యువనేత కలవగుంట భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. తొట్టంబేడు మండలం గుండేలి గుంట ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్న చెంచయ్య అనే ఉపాధ్యాయుని ఘనంగా సన్మానించి అంబేద్కర్ చిత్రపటాన్ని బహు కరించారు. అనంతరం భరత్ రెడ్డి విద్యార్థులకు క్రికెట్ కిట్లు, స్కిప్పింగ్ రోప్స్‌తో పాటు పలు రకాల క్రీడా సామగ్రి అందజేశారు.

చిన్నగొట్టిగల్లు : మండలంలోని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేట్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు

శ్రీకాళహస్తిలో..

గురుశంకర ప్రసాద్, ఎస్సీ నాయకులు నాగరాజ, డప్పు కళాకారుల సంఘం మురళి, కెవిపియస్ సహదేవయ్య, మురళి, విమ్స్ కోఆర్డినేటర్ రహంతుల్లా, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వెంకట్రమణ, ఎస్సీ,ఎస్టీ హాస్టల్ వార్డన్ వెంకటేశ్వర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

యర్రావారిపాలెం: మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎంఎస్‌పిలకు చెందిన దళిత సంఘాల నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

బిఎన్‌కండ్రిగ: మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ దగ్గర అంబేద్కర్ మండల ఎస్సీ, ఎస్టీ గ్రామీణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఉగ్గుముడి గురునాధం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా బిఎన్‌కండ్రిగ ఎస్ఐ మంజునాథ రెడ్డి పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. .అనంతరం తహశీల్దార్ కార్యాలయంలోనూ, జిల్లా పరిషత్ హైస్కూల్‌లోను కళ్లవెట్టి ఉన్నత పాఠశాలలో, పల్లమాల కేంద్రాలలో అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు

గూడూరు రూరల్: భారతదేశ రాజ్యాంగాన్ని మనువాదుల దాడుల నుండి కాపాడుకోవాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. గూడూరు టవర్ క్లాక్ సెంటర్‌లో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేద ప్రజలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

దొరవారిసత్రం : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, గురుకుల పాఠశాల, ఏకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మిన మలమూడి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. తహశీల్దార్ గోపిరెడ్డి అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

పాకాల: మండలంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో అధ్యక్షుడు ఆనందయ్య ఆధ్వర్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, పాకాల గ్రామపంచాయతీ కార్మికులు సిఐటియు నాయకులు

పాకాలలో..

మధుసూదన్ రావు ఆధ్వర్యంలో, పిసిసి కార్యదర్శి కలికిరి నారాయణస్వామి ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగులు ఆధ్వర్యంలో, మండలంలోని బిల్లయ్య గారి పల్లిలో దళిత నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

బాలాయపల్లి: మండల రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ అజ్మతుల్లా ఖాన్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజాసంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు గద్దె మునెయ్య ఆధ్వరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి జరిగింది.

రేణిగుంట: పట్టణంలో వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, గౌరేంద్ర, జూలియన్ రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి అర్పించారు. ఎంపీటీసీ నాగరాజ్, సిపిఐ మండల అధ్యక్షుడు తులసి రాజన్, డాక్టర్ గౌరీ సిపిఎం అధ్యక్షులు నరసింహారెడ్డి, గువ్వల కాలనీ అధ్యక్షుడు వేలు పాల్గొన్నారు.

గూడూరు: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్, బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో బాలింతలకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

పుత్తూరు టౌన్ : పట్టణంలోని సిపిఎం కార్యదర్శి ఆర్ వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలసి నివాళులర్పించారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు స్పందించి అంబేద్కర్ రాసిన చట్టాలను అమలు చేయాలని కోరారు. సిపిఎం నాయకులు ఏ విజయ్, పురుషోత్తం, గోవిందా స్వామి, కృష్ణమూర్తి, ఎగువ కనకంపాలెం సర్పంచ్ బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని అంబేద్కర్ ట్రస్ట్ భవన్ విశ్రాంతి జడ్జి దొరస్వామి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు



పుత్తూరులో..

నేర నిర్మూలనలో పోలీసుల పనితీరు భేష్

మీడియా సమావేశంలో డీఐజీ రవిప్రకాష్

ప్రజాశక్తి -సత్యవేడు, పిచ్చాటూరు: తిరుపతి జిల్లా సత్యవేడు పోలీసు సర్కిల్ పరిధిలో నేర నిర్మూలనకు సంబంధించి సర్కిల్ పోలీసులు బాగా పని చేస్తున్నారని డిఐజి రవి ప్రకాష్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన సత్యవేడు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా డిఐజి రవి ప్రకాష్ మీడియాతో మాట్లాడుతూ నేర నిర్మూలన 90 శాతం వరకు మెరుగు పడిందన్నారు. మిగిలిన 10 శాతం కూడా పూర్తిగా అరికట్టి జీరో శాతం తేవడానికి అన్ని చర్యలు తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా డెకాయిట్, రాబరీ వంటి నేర ప్రవృత్తిలో రౌడీ షీట్లు ఓపెన్ చేయడానికి పోలీస్ అధికారులకు సూచనలు ఇచ్చామన్నారు. నాగలాపురం పరిధిలో ఫారెస్ట్ పరిధి అధికంగా ఉండడం వల్ల నేరాలు స్వల్పంగా చోటు చేసుకుంటున్నట్టు ఆయన చెప్పారు. రెడ్ నుంచి గ్రీన్ విలేజిలుగా మార్చడానికి అన్ని సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులకు సంబంధించి కేసులు నమోదు చేసి వాటి దర్యాప్తును త్వరితగతంగా పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు. శ్రీసిటీ హైటెక్ పోలీస్ స్టేషన్‌కు నూతన భవనాన్ని శ్రీసిటీ యాజమాన్యమే నిర్మిస్తుందన్నారు. అనంతరం సత్యవేడు పట్టణానికి చెందిన వైసీపీ నాయకులు బెల్ట్ రమేష్, డిఐజి రవిప్రకాష్, జిల్లా ఎస్పీ పరమేష్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పలు రికార్డులను డిఐజి రవి ప్రకాష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిఎస్పి రామరాజు, శ్రీసిటీ డిఎస్పి జగదీష్ నాయక్, సీఐ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

పిచ్చాటూరు: పిచ్చాటూరు పోలీసు స్టేషన్‌లో అనంతపురం రేంజ్ డీఐజీ రవిప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలపై, జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణ, సూచనలపై ఆరాతీశారు. పోలీసు స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.

అనంతరం స్టేషన్ పరిధిలోని పలు నేరాలు,పెండింగ్ రికార్డులు,రోడ్డు యాక్సిడెంట్స్ కేసులు వివరాలను సిఐ సురేష్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మర్యాదపూర్వకంగా డీఐజీని కలసి తమ పరిధిలో నమోదైన కేసులను క్షుణ్ణంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం సచివాలయ మహిళా పోలీసు సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఐజితో పాటు సిఐ సురేష్ కుమార్, ఎస్ఐ, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

మత్స్యకారులకు హెచ్చరిక

ప్రజాశక్తి -చిల్లకూరు: చిల్లకూరు మండల పరిధిలోని సముద్ర ఏరియా ప్రాంతాలైన గుమ్మల దిబ్బ, తమిళపట్నం, కొత్తూరు వరగల్లి మన్నెగుంట ప్రాంత ప్రజలకు సముద్రానికి వెళ్లే మత్స్యకారులకు చేపలు పట్టేందుకు సముద్రం లోపల వెళ్ళరాదని మత్స్యకారుల సంఘం అధ్యక్షులు చాంద్ భాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. తుఫాన్ వచ్చే ప్రమాదం ఉందని వాతావరణం, సముద్రంలో బాగాలేదని ఆయన వివరించారు.

ఆరోగ్యకరమైన పౌష్టికాహారాన్ని అందజేయాలి

ప్రజాశక్తి- కోట: ప్రభుత్వం అందించబడే జగనన్న గోరుముద్ద ఆహారంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎంఈఓ వెంకట సునీల్, వైయస్సార్ క్రాంతి పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు అన్నారు. మంగళవారం కోట మండలంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాలలో మధ్యాహ్న సమయంలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందజేస్తున్న జగనన్న గోరుముద్దను క్షుణ్ణంగా పరిశీలించారు.

పల్లివీధిలోని నడివీధి గంగమ్మకు పొంగళ్లు

అంబళ్లను ఊరేగింపుగా తీసుకొస్తున్న మహిళలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని పల్లె వీధిలో వెలసిన నడివీధి గంగమ్మకు మంగళవారం స్థానిక వైసీపీ నాయకులు సునీల్ చక్రవర్తి ఆధ్వర్యంలో అంబళ్లు పోసి పొంగళ్ళు పెట్టారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో అంబళ్లను ఊరేగింపుగా ఆలయం వరకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్పొరేటర్ కె.నరసింహ, నాయకులు అశోక్, శివారెడ్డి, నాగమణి, లత తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినవి

తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి పట్టణంలోని డోర్: 5-401 (పాత డోర్: 5-237-2-3) ముత్యాలమ్మ గుడి వీడి వాస్తవ్యులు షేక్ ఆసిన్ బాషా మరియు షేక్ హబీబున్నీసా M/o షేక్ షహనాజ్ బేగం గారికి సంభందించి ఒరిజినల్ డాక్యూమెంట్ నెంబర్ 1268/2002, 15-07-2002 శ్రీకాళహస్తి సబ్-రిజిస్టర్ ఆఫీస్ సంభందించి డాక్యుమెంట్ పోయినది. దొరికిన వారు సంప్రదించగలరు : 9885451185, 6305347360

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
O.S.NO. 146/2022

Between:
Chinthagunta Sita Reddy @ Sitamma ... Plaintiff
And:
G. Sujatha and others ... Defendants

SUIT SUMMON TO THE DEFENDANTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION

1. G. Sujatha W/o. Late G. Chengalraju (Dl)
2. G. Rajcsh S/o. Late G. Chengalraju (D2)
3. G. Kalpana D/o. Late G. Chengalraju (D3)
4. G. Priya D/o. Late G. Chengalraju (D4)

All are residing at S.B.R. Puram Village and Post, Vadamalapeta Mandal, Tirupati Dist., A.P.

Please take summons that the above suit filed against the Defendants, for recovery of pronote debts by the Plaintiff same is posted to 23-01-2023, for your appearance. If you have got any abjections you may appear before the above said Court at 10.30 A.M. on 23-01-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

Sri Gali Ramesh, B.Com., B.L.,
Smt. D.C. Prema, LL.M.,
Sri N. Nadhamuni, LL.B.,
Kum S. Nadiya, B.Com., LL.B.,
Sri P. Lakshmi Narayana, B.A., B.L.,
Advocates, Puttur.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT PUTTUR
I.A.NO. 1594/2022
O.S.NO. 146/2022

Between:
Chinthagunta Sita Reddy @ Sitamma ... Petitioner
And:
G. Sujatha and others ... Respondents

NOTICE TO THE RESPONDENTS NO.1 TO 4 BY WAY OF PAPER PUBLICATION

1. G. Sujatha W/o. Late G. Chengalraju (Dl)
2. G. Rajcsh S/o. Late G. Chengalraju (D2)
3. G. Kalpana D/o. Late G. Chengalraju (D3)
4. G. Priya D/o. Late G. Chengalraju (D4)

All are residing at S.B.R. Puram Village and Post, Vadamalapeta Mandal, Tirupati Dist., A.P.

Please take notice that the above suit filed against the defendants recovery of pronote debts by the Plaintiff and also filed a petition in I.A.No. 1594/2022 for attachment of immovable property posted to 23-01-2023, for your appearance. If you have got any abjections you may appear before the Hon'ble Principal Junior Civil Judges Court, Puttur at 10.30 A.M. on 23-01-2023, either in person (or) through an Advocate and file your objections, if you fail to appear on that day, the matter will be decided exparte.

Sri Gali Ramesh, B.Com., B.L.,
Smt. D.C. Prema, LL.M.,
Sri N. Nadhamuni, LL.B.,
Kum S. Nadiya, B.Com., LL.B.,
Sri P. Lakshmi Narayana, B.A., B.L.,
Advocates, Puttur.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -చిల్లకూరు: చిల్లకూరు మండల పరిధిలోని పాచెర్లపాలెం గ్రామ సమీపంలో సోమవారం మధ్యాహ్నం కారు, స్కూటర్ ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. మృతుడు గూడూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. ఈ వ్యక్తి వివరాలు తెలియరాలేదు. మృతుడు ఎర్రచారల చొకా బ్లు రంగు లుంగీ ధరించి ఉన్నారు. పోలీసు వారి వద్ద ఎటువంటి ఆచూకీ, ఆధారాలు లేవు. మృతి చెందిన వ్యక్తిని తమ కుటుంబ సభ్యులు గానీ, బంధువుల గాని గుర్తుపట్టినట్లయితే చిల్లకూరు ఎస్ఐని సంప్రదించవలసిందిగా కోరారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలలైన సంఘటన మండలంలో జరిగింది. వివరాల మేరకు.... రూరల్ మండల పరిధిలోని తడుకు గ్రామం వద్ద మంగళవారం మధ్యాహ్నం తిరుపతి నుండి కంపెనీ ప్రతినిధులతో డిక్సిన్ బస్సు పుత్తూరుకి వస్తుండగా తడుకు వద్ద ఆగి కంపెనీ ప్రతినిధులను దింపుతుండగా, వెనక నుండి ద్విచక్ర వాహనదారుడు సుబ్బానాయుడు కండ్రిగకు చెందిన ఎం.వర్మ, (34)ను ఢీకొంది. దీంతో తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు చికిత్స నిమిత్తం పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తరలించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి

నూతన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ నగరి నియోజవర్గ ఇన్‌ఛార్జి పోచారం."రాకేష్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన తరువాత మంగళవారం మొట్టమొదటిసారిగా ఆయన జిల్లాకు వచ్చారు. ఈ సంధర్భంగా నగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి విచ్చేసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కేంద్రంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపడం కాంగ్రెస్తోనే సాధ్యమన్నారు. గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని ప్రతిష్ఠ చేస్తామన్నారు. కొత్తగా ఎన్నికైన పిసిసి ప్రెసిడెంట్ రుద్రరాజు, ఇతర కమిటీలతో కలిసి పని చేస్తామన్నారు. రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో యువతకు పెద్దపీట వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ మెంబర్ భానుమూర్తి. పిసిసి సెక్రెటరీ బుల్లెట్ రవి, రాంభూపాల్ రెడ్డి, పరదేశి, ఇనాయతుల్లా, నాగేశ్వరరావు, సుప్రజ, డిల్లి, దేశయ్య, నటరాజ ముధలియార్, ఆర్.బాబు, చిరంజీవి రెడ్డి, ఫైరోజ్‌ఖాన్, లోహితరాజు, సతీష్, కేఎస్ మణి, కుమార్, గోపాల్, కార్తీక్, దివాకర్, దేశప్ప, శివ, సుమన్, కామరాజ్, మహేష్, వెంకటేష్, హరీష్,బాబు, చిన్ని పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ కొళాయిని అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-నాయుడుపేట: 2024 సంవత్సరం నాటికి ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి, సురక్షిత మంచినీటి కుళాయిని అందించటమే జల్ జీవన్ మిషన్ (జెజెఎం) ఉద్దేశమని సబ్ డివిజనల్ సోషల్ డెవలప్‌మెంట్ ఎక్స్‌పర్ట్ యాలసిరి నాగార్జున అన్నారు. మంగళవారం భీమవరం సచివాల యంలో భీమవరం, చిగురుపాడు, తిమ్మజికండ్రిగ పంచా యతీలలో సహాయక సంస్థ రైజస్ ఆధ్వర్యంలో సచివాలయాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత పరిరక్షణే లక్ష్యంగా జెజెఎం పనిచేస్తుందని ఇన్‌ఛార్జి హెడ్మాస్టర్ అల్లయ్య, పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొని ఆ సంస్థ ఉద్దేశాలు వివరిం చారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజలు, విద్యార్థులు, రైజస్ టీమ్ మునిరామయ్య, మస్తాన్, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : భారతీయ సంస్కృతికి నిదర్శనంగా, సాంప్రదాయ బద్ధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి విద్యార్థిని పుట్టిన రోజును మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుపతి జిల్లా పుత్తూరు మండలం పరిధిలోని చిన్న రాజు కుప్పం ప్రాథమిక పాఠశాలలో మోహన ప్రియ అనే విద్యార్థి ఐదవ తరగతి చదువుతున్నది. మోహన ప్రియ పుట్టినరోజును వినూత్నంగా జరపాలని ఆ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ భారతీయ సంస్కృతికి నిదర్శనంగా జ్యోతి ప్రజ్వలన చేసి లడ్డూలు, కమలా పండ్లు, అరటి పండ్లు, చాక్లెట్లు, పువ్వులతో మోహన ప్రియ పుట్టిన రోజు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, అంగన్వాడి ఉపాధ్యాయులు భారతి, మునికుమారి పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ దిల్ షా సభ్యులు ప్రియా, రేష్మ, కస్తూరి రమాదేవి తదితరులు పుట్టినరోజు జరుపుకున్న మోహన ప్రియను అక్షింతలు వేసి ఆశీర్వదించారు.

'చొక్కాని' ఉత్సవంలో అపశృతి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: తమిళ కార్తీక మాసాన్ని పురస్కరించు కొని స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం రాత్రి నిర్వహించిన చొక్కాని ఉత్సవంలో అపశృతి చోటు చేసుకుంది. దీపాన్ని వెలిగించే క్రమంలో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఆ మంటల్లో కాలుతున్న తాటిమట్టలు కొన్ని ఉత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులపై పడ్డాయి. ఈ క్రమంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న మహిళా సెక్యూరిటీ లక్ష్మిపై పడడంతో గాయపడింది. అంతేకాకుండా మంటల నుంచి తప్పించుకునేందుకు భక్తులు ప్రయత్నించడంతో తోపులాట జరిగింది. ఈ తోపులాటలో మహిళా సెక్యూరిటీ శ్రీదేవికి చెయ్యి విరిగింది. మరో మహిళా సెక్యూరిటీ సుజాతకు స్వల్ప గాయ్యాలయ్యాయి. గాయపడ్డ వీరిని హుటాహుటిన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వెంకటగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EA 42/2021
EP 4/ 2018
OS 8/2017

పుప్పల సాయి శ్రీనివాస్ ... పిటీషనర్/డి.హెచ్.ఆర్.
VS
1)పరమాల చిన్నస్వామి (died)
2) పరమాల గురవయ్య & వగైరా
... రెస్పాండెంట్స్/ జె.డి.ఆర్స్

నోటీసు

To
పరమాల పాపయ్య తండ్రి చిన్నస్వామి
సంగవరం గ్రామము, బాలాయపల్లి మండలం
తిరుపతి జిల్లా(ఆం.ప్ర).

పై EP లో మిమ్మల్ని మీతండ్రి లేట్ చిన్నస్వామి వారసుడిగా పై EP లో చేర్చమని పై పిటీషన్ దాఖలు చేసి వున్నారు. సదరు EP పిటీషను పై కోర్టులో మీరు హాజరు నిమిత్తం తేది.15-12-2022 తేదికి వాయిదా వేయబడి వున్నది. ఆదినము మీరు ఉదయం 10.30గం॥లకు పై కోర్టులో హాజరు కావలెను. అట్లు తప్పిన యెడల మీ పరోక్షములో తీర్మాణము చేయబడను.

వాయిదా: 15.12.2022

ఇట్లు
బి.రామదాసు బి.ఎ.,బి.యల్.,
బి.మురళీకృష్ణ బి.కాం.,బి.యల్.,
డి.హెచ్.ఆర్.తరుపున, న్యాయవాదులు
వెంకటగిరి